17వ
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం,20 జూన్ 2024


# సికిల్‌సెల్ ఏనీమియా నిర్మూలనపై అవగాహన ర్యాలీ



**ఎటపాక, మేజర్‌న్యూస్:** జాతీయ సికిల్‌సెల్ ఎనీమీయా నిర్మూలన కమిషన్ అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు బి.గౌతమి, డాక్టర్ ప్రశాంతి ఆధ్వర్యంలో బుధవారం పిహెచ్ నుండి లక్ష్మీపురం సెంట్రల్ వరకు సికిల్ సెల్ వ్యాధి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డా. గౌతమి మాట్లడుతూ ఈ వ్యాధి ప్రధానంగా గిరిజన ప్రాంతంలో, గిరిజన ప్రజల్లో తీవ్రంగా ప్రభావం చూపిస్తుంది అని, ఇది అంటు వ్యాధి కాదు కానీ వంశ పారంపర్యంగా అణువంశిక లోపం వల్ల సంక్రమిస్తుంది అని, నీరసం, గుండె దడ వంటి సాధారణ లక్షణాలు, అలానే తేలికగా అంటు వ్యాధులు సోకడం, రక్త ప్రవాహ అంతరాయం వల్ల ప్లీహం వాపు, కామెర్లు, పక్షవాతం, గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక, తీవ్రమైన వ్యాధులకు గురికావడం జరుగుతుంది కాబట్టి ముందుగా అందరూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకుని తగిన జాగ్రత్త వహించాలన్నారు. అలానే వ్యాధిగ్రాస్తులు తగిన వైద్యం తీసుకోవడం వల్ల మన ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని 2047 నాటికి సికిల్‌సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన సాధ్యం ఔతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కణితి మధు, టి.కాంతారావు, టి.జంపన్న, వెలుగు ఏపీఎం స్వామి, వివోఏ లు నాగమణి, శంకర్, కొట్టే నారాయణ, యానిమినేటర్ గంగా భవాని, ఎంపీహెచ్ఇవో, ఏఎన్ ఎంలు ఆదిలక్ష్మి, ఆశా, అంగన్వాడీ, పాఠశాల విద్యార్థులు, పంచాయతీ సిబ్బంది, సెక్రెటరీ, మహిళా పోలీసు, సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్, ఎంపియుపిఎస్ స్కూల్ పాల్గొన్నారు.

# కాకినాడ సమగ్ర అభివృద్ధి సాధన ధ్యేయంగా
# కార్యాచరణకు శ్రీకారం

- డంపింగ్ యార్డ్ తరలింపు, సర్పవరం నుండి పాత పోర్టు రైల్వే స్టేషన్ వరకు రోడ్డు నిర్మాణం
- గంజాయి డ్రగ్స్, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం
- స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే కొండబాబు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** గడచిన ఐదేళ్ల వైకాపా ప్రభుత్వంలో గాడి తప్పిన కాకినాడ నగర అభివృద్ధిని తిరిగి గాడిలో పెట్టేందుకు కార్యచరణకు శ్రీకారం చుట్టినట్లు కాకినాడ స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. బుధవారం కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఇతర అధికారులతో కలిసి ఆయన సంజీవ్ నగర్ డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ జననివాసాల మధ్య ఉన్న డంపింగ్ యార్డ్ తరలించేందుకు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కాకినాడ నగరానికి దూరంగా ఎన్ఎఫ్‌సిఎల్ సంస్థకు చెందిన 20 ఎకరాల భూమిని సేకరించి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ రూపకల్పనకు ప్రతిపాదనలు చేయగా మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తన అక్రమ సంపాదనకు జననివాసాల మధ్య ఉన్న సంజయ్ నగర్ డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని అడ్డాగా చేసుకుని గంజాయి డ్రగ్స్ అసాంఘిక కార్యకలాపాలను నిర్వహించడానికి అనువైన ప్రాంతంగా ఎంచుకుని ఇక్కడ జనసంచారం లేకుండా చేయడం కోసం కేవలం కిలోమీటర్ మేర రోడ్డు వేయకుండా నియంత్రించాడని, ఈ ప్రాంతంలో అధిక సంఖ్యలో లారీలు ఎగుమతి దిగుమతులకు సంబంధించి ఎక్కువ భాగం కార్యకలాపాలు సాగిస్తుండటం మూలంగా ఈ రోడ్డును డంపింగ్ యార్డ్ నుండి కాకినాడ పాత రైల్వే స్టేషన్ వరకు తక్షణం పునరుద్ధరించే ప్రయత్నంలో నేడు మున్సిపల్ అధికారులను కోరడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా ఎక్కువ మంది పేద మధ్య తరగతి ప్రజలు నివసించే ఈ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ మూలంగా అనేక ఇబ్బందులు పడుతూ అనారోగ్యాల పాల్పడుతున్నారని వారి సమస్యను పరిష్కరించేందుకు గాను సంజీవ్ నగర్ నుండి డంపింగ్ యార్డ్ ను మరో ప్రాంతానికి తరలించే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి నుండి కాకినాడ నగరంలో గంజాయి డ్రగ్స్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇందుకు సంబంధించి పోలీసు ఇతర యంత్రాంగంతో నిరంతర నిఘా వ్యవస్థ రూపొందించడం జరిగిందన్నారు. ప్రజల జీవన విధానానికి అడ్డంకులు సృష్టించే వ్యక్తుల కదలికలపై కూడా పోలీసులు దృష్టి సారిస్తారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకటరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే కొండబాబు గారి సూచనల మేరకు సర్పవరం నుండి పాత పోర్టు రైల్వే స్టేషన్‌కు వెళ్లే రోడ్డును యుద్ధ ప్రాతిపదిక పైన నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజల జీవన విధానానికి అడ్డంకిగా ఉన్న డంపింగ్ యార్డ్ తరలింపు పై సాధ్య అసాధ్యాలను పరిశీలించి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

పోర్ట్ సిఐ సుమంత్ మాట్లాడుతూ కాకినాడ నగరంలో గంజాయి నిర్మూలన దిశగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని ఇప్పటికే పలువురిని అదుపులోకి తీసుకుని గంజాయి విక్రయాలు వినియోగంపై దృష్టి సారించి నిందితులను అదుపులోకి తీసుకుని గంజాయి వినియోగ బాధితులకు కౌన్సెలింగ్ ద్వారా పరివర్తన సాధించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు, తెలుగుదేశం పార్టీ కాకినాడ సిటీ అధ్యక్షులు మల్లిపూడి వీరు, మాజీ కార్పొరేటర్ ఒమ్మి బాలాజీ, గదుల సాయిబాబా, సంగిశెట్టి అశోక్, లారీ యూనియన్ నాయకులు అల్లం రాజు, దాసరి శ్రీనివాసరావు, ముత్యం, ఏలిపే శ్రీనివాస్, అడిగర్ల గంగబాబు తదితరులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ ఎనిమియా వ్యాధి రహిత భారత్‌గా మార్చాలి

**- గొంగడి వెంకట రామిరెడ్డి**



**ఎటపాక, మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల సచివాలయ పరిధిలోని పినపల్లి హైస్కూల్లో విద్యార్థు లకు సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి అవగాహన కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి హాజరవడం జరిగింది. ఈసందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2047 నాటికి సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిరహిత భారత్‌గా మార్చడానికి పిలుపునివ్వడం జరిగిందని దానిలో భాగంగా, పినపల్లి స్కూల్లో డాక్టర్ ప్రత్యుష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. సికిల్ సెల్ ఎనీమియా వంశపారంపర్యంగా వచ్చే వ్యాధులలో ఒకటి, ఇది ఎర్ర రక్త కణాల నిర్మాణంపై ప్రభావం చూపుతుంది, ఇది శరీరం అంతటా ఆక్సిజన్ ప్రభావం చూపుతుంది అని తెలిపారు. సికిల్‌సెల్ ఎనీమియా వ్యాధి యొక్క లక్షణాలు, రక్త కణాల సంఖ్య తగ్గడం, కళ్ళు పసుపు రంగులోకి మారటం, తీవ్రమైన ఒళ్ళు నొప్పులు మరియు కీళ్ల నొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అలసట, తరచుగా వచ్చే అంటువ్యాధులు, గర్భధారణ సమయంలో సమస్యలు, అవయవ వైఫల్యం, పెరుగుదల సమస్యలు, సికిల్‌సెల్ ఎనీమియా చికిత్స ప్రధానంగా నొప్పుల ఎపిసోడ్లను తగ్గించడం, లక్షణాలను తగ్గించడం జరుగుతుంది. మందులు మరియు రక్త మార్పిడిలను చికిత్సగా ఉపయోగించవచ్చును. ఈ మందులు ఎటువంటి ఉపశమనాన్ని కలిగించనట్లయితే, శస్త్ర చికిత్స పద్ధతులు సూచించబడతాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి, ఉపసర్పంచ్‌తోట శశి కుమార్, పినపల్లి స్కూల్ హెడ్మాస్టర్,పిఈటి, మెడికల్‌సిహెచ్‌ఓలక్ష్మి, ఏఎన్ఎం, ఇర్ఫా జయ మరియు ఆదిలక్ష్మి, మహిళా పోలీస్ శాంతి మరియు మెడికల్ సిబ్బంది, స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నిధులతో గుఱ్ఱపుడెక్క తొలగింపు



**కాకినాడ, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** కరప మండలం పెనుగుదురు వద్ద ఇరిగేషన్ శాఖ పరిధిలో కే.ఎం.జె. కెనాల్ పంట కాలువ ఉంది. ఈ కాలువతో పాటు వెంకటప్పయ్య డ్రైన్ ఉంది. అవి అన్నీ గుఱ్ఱపుడెక్కతో నిండిపోయాయి. కరప, పెనుగుదురు, పాతర్లగడ్డ, గొర్రిపూడి తదితర గ్రామాల రైతులు ఈ విషయాన్ని బుధవారం రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ దృష్టికి తెచ్చారు. ఆయన వెంటనే ఇరిగేషన్, డ్రైనేజి శాఖ అధికారులతో మాట్లాడారు. వారు బడ్జెట్ లేదని చేతులెత్తేశారు.ఇపుడు గుర్రపుడెక్క, సిల్టు తొలగించని పక్షంలో ఆకుమడులకోసం విత్తనాలు వేస్తే కొట్టుకుపోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రెండు శాఖల నిధులు ప్రభుత్వం ఇతర పనులకు మళ్లించినట్లు ఎమ్మెల్యే గుర్తించారు. జాప్యం జరగకుండా వెంటనే తన సొంత నిధులతో ఆ పనులు మొదలుపెట్టేందుకు తన కుమారుడు సందీప్‌ను ఇచ్చి పర్యవేక్షణ కోసం అధికారులను పంపారు. అధికారుల పర్యవేక్షణలో పనులు జరుగుతున్నాయి. రైతులు హర్షం వ్యక్తం చేసి ఎమ్మెల్యేను అభినందించారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి మాచర్రావు, అధ్యక్షులు యాళ్ళ హరినాథ్, జనసేన గ్రామ అధ్యక్షులు గంట నానిబాబు, కరప మండల అధ్యక్షులు బండారు మురళి, సీనియర్ నాయకులు భోగిరెడ్డి కొండబాబు, జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి భోగిరెడ్డి గంగాధర్, కరప మండల ఉపాధ్యక్షులు అనుకుల రాంబాబు, కరప మండల కార్యదర్శి పప్పుల మల్లిబాబు, రెడ్డిపల్లి భాస్కర్, అధికారులు పాల్గొన్నారు.

# సానా సతీష్ బాబు జన్మదినం సందర్భంగా హాట్ బాక్స్‌ల పంపిణీ



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ సానా సతీష్ బాబు జన్మదినం పురస్కరించుకుని హరీష్ చారిటబుల్ ఆర్గనైజేషన్ 20 వేల రూపాయల విలువచేసే హాట్ బాక్సులను రైయిన్బో చిల్డ్రన్స్ హోమ్‌కు బహుకరించడం అభినందనీయం అని పలువరు వక్తలు పేర్కొన్నారు.

కాకినాడ జగన్నాధపురంలో గల రైయిన్బో చిల్డ్రన్స్ హోమ్ సానా సతీష్ బాబు జన్మదినం సందర్భంగా హరీష్ చారిటబుల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సతీష్‌బాబు జన్మదిన వేడుకలను నిర్వహించారు. తొలుత సతీష్ బాబు జన్మదిన కేక్‌ను తలాటం హరీష్ కట్ చేసి చిన్నారులకు పంపిణీ చేసారు. హోమ్ అధ్యక్షులు లక్ష్మీ నాగేంద్రకు హరీష్ చారిటబుల్ ఆర్గనైజేషన్ చైర్మన్ తలాటం హరీష్ 20 వేల రూపాయల హాట్ బాక్స్‌లను బహుకరించారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ హరీష్ చారిటబుల్ ఆర్గనైజేషన్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వీరబాబు, పెనిశెట్టి సురేష్, పెడకా శేషు రాజేష్, హాస్టల్ చిన్నారులు పాల్గొన్నారు.

# మెరుగైన పారిశుద్ధ్య సేవలే లక్ష్యం

**- కమిషనర్ జే.వెంకటరావు - పారిశుద్ధ్య పనులు తనిఖీ**
**- ముగ్గురుకి షోకాజ్ నోటీసులు**



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** ప్రజారోగ్య పరిరక్షణలో కీలకమైన పారిశు ద్ధ్య విభాగాన్ని పూర్తిగా గాడిలో పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నా మని నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు తెలిపారు. పారిశుద్ధ్య పనులలో ఎలాంటి అలసత్వాన్ని ఉపేక్షించభోమని స్పష్టం చేశారు. బుధవారం ఆయన గాంధీనగర్ రైతుబజార్, వెంకట్‌నగర్, సిద్ధార్థనగర్, శంతనపురికాలనీ, కొత్తపేట మార్కెట్, కొత్తకాకినాడ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. పలు ప్రాంతాల్లోని కమ్యూనిటీ టాయ్‌లెట్స్‌ను సందర్శించి అక్కడ అందుతున్న సేవలను ఆరా తీశారు. కొన్నిచోట్ల కమ్యూనిటీ టాయ్‌లెట్స్ నిర్వహణలో లోపాలను గుర్తించి అవసరమైన సదుపాయలను కల్పించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కొన్నిచోట్ల అలసత్వాన్ని గుర్తించి సిబ్బంది పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఇందుకు బాధ్యులైన ఒక శానిటరీ ఇన్స్‌పెక్టర్, ఇద్దరు శానిటరీ సెక్రటరీలకు షోకాజ్ నోటీసులు ఇస్తున్నట్టు కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ్యం విషయంలో ఎటువంటి నిర్లక్ష్యాన్ని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. అదే సమయంలో కమ్యూనిటీ టాయ్‌లెట్స్ నిర్వహణ విషయంలో కూడా ఆయా ప్రాంతాల స్థానికులు తగిన సహకారం అందించి సహకరించాలని కోరారు. కాకినాడ నగరంలో ప్రజలకు మెరుగైన వసతులు అందాలనేలక్ష్యంతో తీసుకుంటున్న చర్యలకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి డాక్టర్‌పృధ్వీచరణ్, శానిటరీ సూపర్‌వైజర్ రాంబాబు, శానిటరీ ఇన్స్‌పెక్టర్ ప్రసాద్, శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌కు భారతరత్నకై విజ్ఞప్తి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావుకు భారతరత్న ఇప్పించాల్సిందిగా కోరుతూ దాపర్తి జ్యోతి కృష్ణ విజ్ఞప్తి చేశారు. కాకినాడ నగర శాసనసభ్యులుగా వనమాడి కొండబాబు ఎన్నికైన సందర్భంగా స్వయంగా వారిని కలిసి ప్రత్యేక వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. అంతకుముందు కొండబాబును ప్రత్యేకంగా సన్మానించి ప్రత్యేక జ్ఞాపిక అందజేశారు. జ్యోతి కృష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేయడం ద్వారా దేశ విదేశాలలో ఉన్న తెలుగు వారికి ఎంతో కీర్తి ప్రతిష్టలు, గుర్తింపు తీసుకొచ్చిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎంతో మేలు చేయడమే కాక పేదరిక నిర్మూలనకు ఎనలేని కృషి చేశారని ప్రస్తావించారు.పెద్దిరెడ్డి సతీష్ మాట్లాడుతూ ఇటీవల ఎన్.టి.ఆర్. పేరిట స్మారక తపాల బిళ్ళను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసి ఎన్టీఆర్ గౌరవాన్ని మరింతగా పెంచారని గుర్తు చేశారు. ఎన్టీఆర్‌కు భారతరత్నతో సత్కరించడం అంటే తెలుగు ప్రజల ఆరాధ్య దైవాన్ని నిరంతరం స్మరించుకుంటారని చెప్పారు. చలనచిత్ర రంగంలోనూ, రాజకీయాలలో, సామాజిక సేవా రంగాలలో ఎంతో కీర్తిని ఆర్జించిన గొప్ప వ్యక్తి ఎన్.టి.ఆర్ అన్నారు.గాంధీ రాజు మాట్లాడుతూ తాము చేసిన విజ్ఞప్తిని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి వారి ద్వారా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్స్ చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ శతజయంతి కార్యక్రమాలు రాష్ట్రంలో, దేశంలోనూ, ఇతర దేశాలలోనూ ఘనంగా నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తు చేస్తూ తమ అభ్యర్థనను అమలు దిశగా కృషి చేయాల్సిందిగా కొండబాబుకు విజ్ఞప్తి చేశారు.

# నెల్లిపాకలో జాతీయ సికిల్‌సెల్
# ఎనీమియా వ్యాధి నిర్మూలన మిషన్ అవగాహనా ర్యాలీ



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక పి.హెచ్.సి. ఆధ్వర్యంలో బుధవారం మెడికల్ ఆఫీసర్స్ డా.ప్రత్యూష్, డా. విష్ణుప్రియ నేత్రుత్వంలో, పి.హెచ్.సి. మరియు పారామెడికల్ సిబ్బంది, ఎటపాక మండల అంగన్వాడీ మరియు ఐకెపి సిబ్బంది సమన్వయంతో నెల్లిపాక ప్రభుత్వం హైస్కూల్ విద్యార్థులతో నెల్లిపాక గ్రామంలో ప్రధాన రహదారులలో జాతీయ సికిల్‌సెల్ ఎనీమియా వ్యాధి నిర్ములాన మిషన్ అవగాహనా ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం హై స్కూల్లో విద్యార్థులకు పుర ప్రజలకు అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ఈ వ్యాధి ప్రధానగా గిరిజన ప్రాంతంలో గిరిజన ప్రజల్లో తీవ్రంగా ప్రభావం చూపిస్తుంది. ఇది అంటు వ్యాధి కాదు కానీ వంశ పారంపర్యంగా అణువంశిక లోపం వల్ల సంక్రమిస్తుంది. ఈ వ్యాధిగ్రస్తుల్లో తీవ్రమైన రక్త హీనత, అవయవాల్లో వాపులు, ఆయాసం, నీరసం, గుండె దడ వంటి సాధారణ లక్షణాలు, అలానే తేలికగా అంటువ్యాధులు సోకడం, రక్త ప్రవాహ అంతరాయం వల్ల ప్లీహం వాపు, కామెర్లు, పక్షవాతం, గుండెజబ్బులు వంటి దీర్ఘకాలిక, తీవ్రమైన వ్యాధులకు గురికావడం జరుగుతుంది కాబట్టి ముందుగా అందరూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకుని తగిన జాగ్రత్త వహించాలి. అలానే వ్యాధిగ్రాస్తులు తగిన వైద్యం తీసుకోవడం వల్ల మన ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని 2047 నాటికి సికిల్‌సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన సాధ్యం ఔతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్, ప్రధానోపాధ్యాయులు, వెలుగు సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# 'నేను బడికి పోతా'పై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** "నేను బడికి పోతా" ఎన్రోల్మెంట్ డ్రైవ్ మరియు కాంపెయిన్ కార్యక్రమం ను అమలు చేయుట కొరకు లైన్ డిపార్టుమెంటులతో అధికారులతో, జిల్లా సెక్టరాల్ అధికారులుతో జిల్లా స్థాయి సమన్వయ సమావేశంను బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి పిల్లి రమేష్ ప్రాజెక్ట్ అధికారి ఛాంబర్ నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా లైన్ డిపార్టుమెంటు అధికారులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది."నేను బడికి పోతా"- ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ మరియు క్యాంపెయిన్‌ను జిల్లా వ్యాప్తంగా తేది. 13-06-2024 నుండి 12-07- 2024 వరకు అన్ని గ్రామాలలో మరియు ఆవాసాలలో పాఠశాల విద్యా శాఖ మరియు సమగ్ర శిక్ష సమన్వయముతో కార్యక్రమాలును నిర్వహించాలని, షెడ్యూల్ ప్రకారం గ్రామీణ మరియు ఆవాస ప్రాంతాలలో అంగన్వాడి కేంద్రములను సందర్శించి ఆరు సంవత్సరాల నిండి వున్న అర్హులైన పిల్లలందరినీ సమీప ప్రభుత్వ పాఠశాలల్లో 100% నమోదు చేయాలని, 6-14 ఏళ్లలోపు పిల్లలెవరూ బయట వుండ కూడదని అట్టి పిల్లలు పాఠశాలలో మాత్రమే ఉండేలా చర్యలు తీసుకోవాలని, డ్రాపౌట్ పిల్లలందరినీ తిరిగి పాఠశాలకు తీసుకురావడానికి గ్రామాలలో గాల అన్ని ఆవాస ప్రాంతాలల్లో మండల స్థాయిలో/ గ్రామా స్థాయిలో కమిటి లు ఏర్పాటు చేసి "నేను బడికి పోతా" నమోదు కార్యక్రమంను ద్వారా సమావేశాలు, శిబిరాలు ఏర్పాటు చేసి కార్యక్రమాలును అమలు చేయవలెనని జిల్లా విద్యాశాఖ అధికారి పి. రమేష్ తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ అండ్ కాంపెయిన్ ను ఎన్యుమరేటర్లు గా సి.ఆర్.పి లు, ఐ.ఇ.ఆర్.పి లు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ లు, కె.జి.బి.వి.సి.ఆర్.టి లు, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లు, అంగన్వాడి వర్కర్స్ (ఐ.సి.డి.ఎస్) పాల్గొని గ్రామాలలో డోర్ టు డోర్ సందర్శనలు చేసి జీరో ఓ.ఎస్.సి ఆవాస ప్రాంతాలుగా తీర్చి దిద్దాలన్నారు. అందరు లైన్ డిపార్టుమెంటు అధికారులు విద్యా అవగాహనా శిబిరాలు నిర్వహణ, విద్య యొక్క ప్రాముఖ్యతపై పోస్టర్లను సిద్ధం చేసి విడుదల చేయడం మరియు రాష్ట్ర మరియు కేంద్రం అందించే సౌకర్యాలు, పథకాలు ప్రభుత్వాలు అవగాహన కల్పించాలని, మండల ఎడ్యుకేషనల్ ఆఫీసుర్లు, స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లు, స్కూల్ హెడ్ మాస్టర్ లు విధిగా కార్యాచరణ ప్రణాళిక ద్వారా "నేను బడికి పోతా" ఎన్రోల్మెంట్ డ్రైవ్ ప్రోగ్రమ్మే ను సందర్శించి మండలం మరియు గ్రామాలలో ప్రజా ప్రతినిధులను కలుపుకొని కార్యక్రమం ను విజయవంతం చేయాలని అధికారులందరికీ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ పంచాయతి ఆఫీసర్ టి.ఆమని, అసిస్టెంట్ కమిషనర్ అఫ్ లేబర్ బుల్లి రాణి, ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.ప్రవీణ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రియంవద, బి.సి.వెల్ఫేర్ ఆఫీసర్, మైనారిటీ వెల్ఫేర్, ఉప విద్యాశాఖాధికారి నాయుడు వెంకటేశ్వరావు పెద్దాపురం, కె.వెంకటేశ్వరరావు కాకినాడ, ఎ.ఎల్.ఎస్. కోఆర్డినేటర్ కె.హరికృష్ణ, సి.యమ్.ఓ. చామంతి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం

**- పోలీసు అధికారులతో కమిషనర్ సమీక్ష**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ-పోలీస్-విద్యుత్‌శాఖల సమన్వయంతో ట్రాఫిక్‌కు అవరోధంగా ఉన్న సమస్యలు, ఇతర అంశాలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు తెలిపారు. బుధవారం ఆయన డిఎస్పీ హనుమంతరావు, ఎస్ఈ పి.సత్య కుమారి ఆయా విభాగాల అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మూడుశాఖలు సమన్వయంతో చేపట్టాల్సిన పలు అంశాలపై చర్చించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో రహదారులపై ఉన్న విద్యుత్‌ఫోల్స్ తొలగింపు, 20 ప్రాంతాల్లో స్పీడ్‌బ్రేకర్ల ఏర్పాట్లు చేయాల్సిన ఆవశ్యకత, విద్యుత్ వైర్లకు అవరోధంగా ఉన్న చెట్టుకొమ్మలను తొలగించడం వంటి అంశాలపై చర్చించారు.

ఆయా విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు ఇటువంటి సమస్యలను సత్వరమే పరిష్కరించడం ద్వారా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సి ఉంటుందన్నారు. ఈ మేరకు ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు సమస్యలపై చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో స్మార్ట్‌సిటీ ఎస్ఈ పి.వెంకటరావు, ట్రాఫిక్ సీఐలు చైతన్యకృష్ణ, ఎన్.రమేష్, టూటౌన్ సీఐ నాగేశ్వర్‌నాయక్, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## అన్నవరప్పాడు వెంకన్న ఆలయ హుండీ లెక్కింపు



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామంలో 16 నెంబర్ జాతీయ రహదారి ప్రక్కన వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ హుండీ లెక్కింపు జూన్ 19వ తేదీ బుధవారం జరిగింది. స్వామి వారి ఆలయంలో దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశముల ప్రకారం హుండీలు ఎంవి రామయ్య పర్యవేక్షణ అధికారి,అన్నవరప్పాడు గ్రామస్తులు ,దాతలు భక్తులు, శ్రీవారి సేవకులచే లెక్కింపు జరపగా34 రోజులకు రూ 4,50,059/-లు అక్షరాల4లక్షల 50వేల 59 రూపాయలు ఆదాయం సమకూరినది అని ఆలయ కార్యనిర్వహణాధికారి మీసాల రాధాకృష్ణ తెలియజేశారు. ఈ లెక్కింపులో విదేశీ కరెన్సీ ,వెండి ,బంగారము వచ్చి ఉండలేదు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బందితోపాటు గ్రామస్తులు భక్తులు, దాతలు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారని అన్నారు.

## పెదబ్రహ్మదేవం గ్రామంలో నేను బడికి పోతా కార్యక్రమం



**సామర్లకోట,మేజర్న్యూస్ :** సామర్లకోట మండలం, పెద బ్రహ్మదేవం గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల-1 నందు బుధవారం మండల విద్యాశాఖ అధికారి వై.శివరామకృష్ణయ్య ఆధ్వర్యంలో పాఠశాల పరిధిలో గల అంగన్వాడీ కార్యకర్తలు తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశం అనంతరం పాఠశాల పరిధిలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. బడి ఈడు గల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించడంపై అవగాహన కల్పించడం జరిగింది. పాఠశాల పరిధిలో ఐదు సంవత్సరాలు నిండిన పిల్లల వివరాలు సేకరించి పాఠశాలలో నమోదు చేయించడం జరిగింది. పాఠశాల పరిధిలో ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలు సుమారు 24 మంది ఉండగా, 24 మందిని పాఠశాలలో నమోదు చేయించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి వై. శివ రామకృష్ణయ్య తెలిపియున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రణాళిక ప్రకారం వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు కృషి

### - జిల్లా కలెక్టర్ జె.నివాస్





**కాకినాడ, మేజర్న్యూస్ :** జిల్లాలో సాంఘిక సంక్షేమం, వెనుకబడిన తరగతుల వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలే అధికారులు ప్రణాళిక ప్రకారం కృషి చేయాలని జిల్లా కలెక్టర్జె. నివాస్అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లో జిల్లాలో సాంఘిక సంక్షేమం, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతిగృహాల ప్రస్తుత పరిస్థితి, మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం, నాడు నేడు పనులు, వసతి గృహాల్లో భోజనం, అల్పాహారం మెనూ, స్టడీ అవర్స్ నిర్వహణ, ఆరోగ్య పరీక్షలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ జె.నివాస్..జిల్లా సాంఘిక సంక్షేమం,వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖల అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సుమారుగా 33ఎస్సీ,41బీసీ సంక్షేమ వసతి గృహాలు ఉన్నాయన్నారు.వసతి గృహాల్లో ఉన్న పిల్లల బాగోగులు బాధ్యత పూర్తిగా సంబంధిత వసతి గృహాలు అధికారులదేనని ఆయన తెలిపారు. తాను రెండేళ్ళ పాటు వసతి గృహంలో ఉండి చదువుకున్నానని, సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని ఆయన పేర్కొన్నారు. 2024-25 విద్యా సంవత్సరం తిరిగి ప్రారంభమైన నేపథ్యంలో జిల్లాలో ఉన్నఎస్సీ,బీసీసంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలే అధికారులు ప్రణాళిక ప్రకారం పని చేయాలని స్పష్టం చేశారు. ప్రాముఖ్యంగా మౌలిక సదుపాయాలకు సంబంధించి వసతి గృహం గదుల్లో విద్యుత్, ట్యూబ్ లైట్లు, మరుగుదొడ్లలో పరిశుభ్రత, బాత్రూం డోర్లు, సక్రమమైన నీటి సరఫరా, తాగు నీరు వంటి అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. ప్రత్యేకంగా బాలికల వసతి గృహాల్లోకి అపరిచిత వ్యక్తులు లోపలికి రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. అనుమతి లేకుండా పిల్లలు బయటికి రాకుండా చూడాలన్నారు. పిల్లల భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దేందుకు మంచి అవకాశం ఉంటుందని, స్టడీ అవర్స్ సక్రమంగా నిర్వహించాలని, పదో తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వసతి గృహాల్లో అమలు చేస్తున్న భోజనం,అల్పాహారం మెనూకి సంబంధించిన బోర్డులను ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు.

ప్రతి 15 రోజులకు ఒకసారి స్థానిక పీహెచ్సీ వైద్య అధికారి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, అధికారుల్లో ఉన్న నిర్లక్ష్య ధోరణి విడిచిపెట్టి, మంచి దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ అధికారులకు సూచించారు.సమావేశంలో సాంఘిక సంక్షేమం శాఖ జేడీ డివీ రమణ మూర్తి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఎం లల్లి, జిల్లా సంక్షేమ వసతి గృహాల సమన్వయ అధికారి జీ.వెంకటరావు, ఎస్సీ, బీసీ అసిస్టెంట్ సంక్షేమఅధికారులు,వసతిగృహాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయను సందర్శించిన ఎన్సిసి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎయిర్ కమోడోర్ వి.ఎం.రెడ్డి



**పెద్దాపురం రూరల్,మేజర్న్యూస్ :** పెద్దాపురం జవహర్ నవోదయను బుధవారం నేషనల్ క్యాడెట్ కార్ప్స్ స్టేట్ డైరెక్టరేట్ (ఆంధ్రప్రదేశ్, తెలంగాణా) డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎయిర్ కమోడోర్ వి.ఎం.రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఇంటర్ డైరెక్టరేట్ స్పోర్ట్స్ షూటింగ్ పోటీలకు ఎంపికైన ఎన్సిసి క్యాడెట్లను కలిసారు. పెద్దాపురంలో నవోదయలో ఈ నెల 18 నుండి 24 వరకు ఈ శిబిరం నిర్వహించడం జరుగుతుందని, అనంతరం జూలై 2 నుండి 24 వరకు, జూలై 15 నుండి 24 వరకు తమిళనాడు తిరుచ్చిలో జరిగే ఐడిఎస్ఎస్సి క్యాంప్లో వివిధ షూటింగ్ ఈవెంట్లలో పాల్గొనేందుకు క్యాడెట్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని నవోదయ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా క్యాడెట్లందరితో మాట్లాడి అన్ని ఈవెంట్లలో పతకాలు సాధించి రాష్ట్ర డైరెక్టరేట్కు అవార్డులు తీసుకురావాలని డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎయిర్ కమోడోర్ వి.ఎం.రెడ్డి ఆకాంక్షించారు.

## సీజనల్ రుగ్మతలపై పీఎంపీలకు అవగాహన సదస్సు



**అనపర్తి, మేజర్ న్యూస్ :** చిన్నారులలో సీజనల్గా వచ్చే రుగ్మతలపై పీఎంపీలు అవగాహన కల్గి ఉండాలని స్థానిక శ్రీనివాస చిల్డ్రన్స్ హాస్పిటల్ వైద్యులు డా.బి.మహేష్ అన్నారు. బుధవారం ఎస్ఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో కమ్యూనిటీ పారామెడిక్స్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) అనపర్తి, బిక్కవోలు మండలాల ఆధ్వర్యంలో మండల కన్వీనర్ వాసంశెట్టి నాగేశ్వరరావు అధ్యక్షతన వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న డా. బిమహేష్ మాట్లాడుతూ చిన్న పిల్లలకు సీజనల్ వచ్చే జ్వరాలు,వాంతులు, విరోచనాలు వంటి రుగ్మతలలో ఏ విధమైన ప్రాథమిక వైద్యం అందించాలో తెలిపారు. చిన్నారులకు వేసే వ్యాక్సిన్ ల ఆవశ్యకతను వివరించారు. దంత వైద్య నిపుణులు డాక్టర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ దంత ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు, రూట్ కెనాల్ వైద్యం గురించి వివరించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పీ దేవానందం లు సంఘ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ డిసాయిరామారెడ్డి,కాపాసత్యనారాయణ, కేఎస్ఎన్ మూర్తి, ఎన్ఎస్ చలం,పీ బాలసుబ్రహ్మణ్యం, ఏనాగేశ్వరరావు, సీహెచ్ రామారావు, కే వెంకటరావు తదితరులు హాజరయ్యారు. అనంతరం డాక్టర్ బి.మహేష్ ను సభ్యులు సత్కరించారు.

## అభివృద్ధి, నిర్వహణ పనులపై కలెక్టర్తో చర్చించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** కలెక్టర్ కె.మాధవీలతను కలిసి అనపర్తి అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలోని పలు అభివృద్ధి, నిర్వహణ పనుల గురించి అనపర్తి అసెంబ్లీ నియోజక వర్గ శాసన సభ్యులు నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి చర్చించడంజరిగింది. బుధవారం స్థానిక కలెక్టరు క్యాంపు కార్యాలయంలో అనపర్తిఅసెంబ్లీ నియోజక వర్గ శాసన సభ్యులుగా ఎన్నికైన తరువాత నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి తొలిసారిగా కలెక్టరును మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా అనపర్తి నియోజక వర్గ పరిధిలో చేపట్టవలసి ఉన్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టరుతో చర్చించడం జరిగింది. ముఖ్యంగా కెనాల్ రహదారి మార్గం తదితర అంశాలపై కలెక్టర్ కు శాసన సభ్యులు వివరించడం జరిగింది.

## సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన ర్యాలీ



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన రాజవొమ్మంగి లో బుధవారం చికెల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక వైద్యాధికారి సుష్మ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, పాఠశాల విద్యార్థులు ఉన్నారు. ప్రపంచ సికెల్ సెల్ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక పిహెచ్సి నుండి అల్లూరి జంక్షన్ మీదుగా గాంధీ సెంటర్ వరకు ర్యాలీ సాగింది. అల్లూరు జంక్షన్ వద్ద మానవహారంగా ఏర్పడి సికెల్ సెల్ ఎనీమియా వ్యాధి నివారణ తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై వైద్యాధికారి సుష్మ అవగాహన కల్పించారు. లాగరాయి వైద్యాధికారి నాగార్జున ఆధ్వర్యంలోకింద్ర ఎంపీపీ పాఠశాల విద్యార్థులతో చికెల్ సెల్ ఎనీమియా వ్యాధి లక్షణాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కింద్ర గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది విద్యార్థులు ఉన్నారు.

# అనుమానంతో భార్యను హతమార్చిన భర్త అరెస్ట్

### - నిందితుడును మీడియా ముందు ప్రవేశ పెట్టిన పోలీసులు




**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ రూరల్ మండలం వాకలపూడి పంచాయతి, హార్బర్ పేట గ్రామం నందు ఈనెల 16వ తేదీన జరిగిన హత్యా కేసు లోని ముద్దాయి అయిన మృతురాలి భర్తను బుధవారం సర్పవరం పోలీసులు అరెస్ట్ చేశారు. దీనికి సంబంధించి సర్పవరం సి.ఐ వైవై ఆర్కె శ్రీనివాస్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మృతురాలు ఓలేటి సీతమ్మ మరియు ఆమె బర్త ఓలేటి నరసింహమూర్తికి సుమారు 8 సంవత్సరాల క్రితం వివాహం అయినది, వీరికి ఇద్దరు అబ్బాయిలు సంతానం. వీరు వాకలపూడి పంచాయతి, హార్బర్ పేట గ్రామం నందు నివాసం వుంటున్నారు. మృతురాలు వలసపాకల రొయ్యల ఫ్యాక్టరీలో పనిచేసేది మరియు ఆమె భర్త కాకినాడ పోర్టులో సెక్యూరిటీ గార్డ్గా పని చేస్తున్నాడు. అయితే ముద్దాయికి భార్య మీద వున్న విపరీతమైన అనుమానం అనే జబ్బుతో గత రెండు నెలల నుండి ప్రియురాలికి ఎవరెవారితోనో అక్రమ సంభందం అంటగట్టి వేధించసాగాడు. ఇది ఇలా వుండగా మృతురాలి భర్త పందాలలో డబ్బులు పోగొట్టుకుని, దానికి గాను మృతురాలి ఒంటి మీద ఉన్న బంగారం వస్తువులు ఇమ్మని ఇబ్బంది పెట్టడం చేయసాగాడు. తదుపరి ఈ నెల 16వ తేదీన ఉదయం 6:30 నిమశాలకు మృతురాలి తల్లికి తన కూతురిని ఎవరో తలపై కొట్టి చంపి బంగారు వస్తువులను పట్టుకుని పోయారని రాబడిన సమాచారం పై హార్బర్పేట వెళ్లి చూడగా అచ్చట మృతురాలు శవము తలపై రక్తం గాయంతో వుండి, ఒంటి మీద ఉండవలసిన బంగారం వస్తువులు కనపడలేదు. మృతురాలి తల్లి తన అల్లుడి పై అనుమానం తెలుపుతూ ఇచ్చిన రిపోర్టు పై సర్పవరం పోలీస్ స్టేషన్ నందు క్రైమ్. నం.344/2024 U/s 302, 380 ఐపిసి గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం అయినది.

దర్యాప్తులో బాగంగా కాకినాడ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎం.జె. భాస్కరరావు మరియు కాకినాడ డిఎస్పీ కె.హనుమంత రావు పర్యవేక్షణలో సర్పవరం ఇన్స్పెక్టర్ వైఆర్.కె. శ్రీనివాస్, ఎస్ఐ సన్యాసిరావు మరియు పోర్ట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుమంత్ దర్యాప్తు చేయడమైనది. ఈ కేసులో ముద్దాయి గురించి సర్పవరం ఇన్స్పెక్టర్ వై.ఆర్.కె. శ్రీనివాస్ రాబడిన ఖచ్చితమైన సమాచారం మేరకు బుధవారం ఉదయం కాకినాడ రూరల్ మండలం వాకలపూడి పంచాయతి, హార్బర్ పేట నందు అరెస్ట్ చేయడమైంది. అరెస్టు కాబడిన ముద్దాయి వద్ద నుండి తన భార్యని చంపడానికి ఉపయోగించిన రక్తపు మరకలు కలిగిన రాయిని, ఆమె శరీరంపై నుండి దొంగలించిన బంగారు వస్తువులు ను స్వాదీనం చేసుకోవడం జరిగింది. ముద్దాయిని జుడిషియల్ రిమాండ్ నిమిత్తం స్పెషల్ మొబైల్ కోర్ట్ నందు హాజరు పరచడం జరుగుతుందని సిఐ వై.ఆర్.కె. శ్రీనివాస్ తెలిపారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు - ఎంపిడిఓ ఉషారాణి



**పెద్దాపురం రూరల్, మేజర్న్యూస్ :** ప్రస్తుత వర్షాకాల సీజన్ దృష్టిలో పెట్టుకుని గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని పెద్దాపురం ఎంపిడిఓ ఎం.ఉషారాణి అధికారులను ఆదేశించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్షిత మంచినీరు ట్యాంక్లు శుభ్రపరచి, రక్షిత నీరు సరఫరా అయ్యేలా, పారిశుద్యం మెరుగుపరిచేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. గ్రామాలలో జిఎల్ఆర్ ట్యాంక్లు, ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రపరచాలని, శుభ్రపరచిన తేదిలను ట్యాంక్లపై వేయాలని, వారానికొకసారి నీటి నమూనాలు సేకరించి నివేదికను ఉన్నతాధికారులకు అందజేయాలని ఆమె తెలిపారు. కుళాయి గొట్టాలను మరమ్మత్తులు చేపట్టి, స్వచ్ఛమైన త్రాగునీరు ప్రజలకు సరఫరా చేసేలా చూడాలన్నారు. వర్షాకాలంలో మురుగునీరు నిల్వ లేకుండా గ్రామాలలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని, అలాగే పారిశుద్యం మెరుగుపరిచేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని, డ్రైన్లలో పూడికతీత తొలగించే పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.

రోడ్లపై చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఓ & పిఆర్డి నక్కా సత్యనారాయణమూర్తి, పంచాయతీ సెక్రటరీలు బి.బి.వి.వి.రమణ, శ్యామలాదేవి, పద్మరాజు, శ్రీనివాసరావు, వీరబ్రహ్మం, శ్రీదేవి, భారతి, నిర్మలాదేవి, కళావతి, ఈశ్వరరావు, త్సలికి దొరబాబు, ఎల్.రాధాకృష్ణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ధర్మరాజు, బషీర్, భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో కేసులో ముద్దాయికి 20 సంవత్సరాల జైలు



**రంపచోడవరం,మేజర్న్యూస్ :** ఫోక్సో కేసులో ముద్దాయికి 20 సంవత్సరాలు జైలు శిక్ష విధించినట్లు రంపచోడవరం ఎస్ఐ మోహన్ కుమార్ తెలిపారు. కేసు వివరములు ఇలా ఉన్నాయి..అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం సబ్ డివిజన్ పరిధిలో 2019 సంవత్సరంలో రంపచోడవరం గ్రామానికి చెందిన ఒక మైనర్ బాలికను పెద్ద వీధి, ఎర్రరెడ్డిపాలెం గ్రామం, వై.రామవరం మండలం, ప్రస్తుతం రంపచోడవరం గ్రామంలో నివాసం ఉంటున్న మద్దికొండ సుధాకర్ అను వ్యక్తి సదరు మైనర్ బాలికకుమాయమాటలుచెప్పి, ప్రేమిస్తున్నాను, పెండ్లి చేసుకుంటాను అని ప్రలోభాలకు లోను చేసి బలవంతముగా ఆమెనువైజాగ్తీసుకొని వెళ్లిపోయినట్లు ఆమె తల్లితండ్రులు పిర్యాదు మేరకు రంపచోడవరం పోలీస్ స్టేషన్ నందు కిడ్నాప్ మరియు రేప్ కేసు నమోదు చేసి, అప్పటి రంపచోడవరం ఏఎస్పీ వకుల్ జిందాల్ కేసు ను దర్యాప్తు చేసి ముద్దాయిని అరెస్ట్ చేసి రిమాండ్ పంపారు. కేసు మొత్తం దర్యాప్తు ముగించి స్పెషల్ ఫోక్సో కోర్ట్, కాకినాడలో ఛార్జ్ షీట్ దాఖలు చేసారు. కోర్ట్లో కేసు ట్రయిల్ జరిగి, ది. 19-06-2024 వ తేదీన స్పెషల్ ఫోక్సో కోర్ట్ కాకినాడ, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పితాని శ్రీనివాసరావు పర్యవేక్షణలో జడ్జి కొండపల్లి శ్రీదేవి ఈ కేసులో తీర్పు ఇచ్చారు. ఈ కేసులో ముద్దాయికి కిడ్నాప్ నేరంలో 6 నెలలు సాధారణ జైలుశిక్ష, రూ.1000లు రూపాయిలు జరిమానా మరియు ఫోక్సో చట్టం ప్రకారం ముద్దాయికి20 సం.లు కఠిన కారాగార జైలు శిక్ష, రూ.5000లు జరిమానా విధించారు. ఈ కేసు విచారణ సమయంలో సాక్షులను ప్రవేశపెట్టి నిందితుడిని శిక్ష పడడానికి కృషి చేసిన కోర్టు హెడ్ కానిస్టేబుల్ కోటిని, కోర్టు మానిటరింగ్ సెల్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్ ను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పితాని శ్రీనివాసరావు ను ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తుహిన్ సిన్హా అభినందించారు.

## శ్రీ సత్య దేవుని దర్శించుకున్న కాకినాడ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



**అన్నవరం, మేజర్న్యూస్ :** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారిని బుధవారం కాకినాడ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ కుటుంబ సమేతంగాశ్రీస్వామి, అమ్మ వారిని దర్శించుకున్నారు.ముందుగా దేవస్థానం అధికారులు ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు.

శ్రీ స్వామి, అమ్మవారి దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వ చనం అందించారు. డి.ఎస్.పి లతా కుమారి శ్రీ స్వామివారి చిత్రపటం అందజేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ కిషోర్, దేవస్థానం సూపర్డెంట్ స్వామీజీ శ్రీస్వామివారి ప్రసాదం అందజేశారు.

## టిడిపి హయాంలో పని చేసిన ఏఎన్ఎంలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

### ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్



**కూనవరం,మేజర్న్యూస్ :** కూనవరం మండలం కోతుల గుట్ట వద్ద బుధవారం నాడు ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగరావు పత్రిక ప్రకటన విడుదల చేశారు కూటమి ప్రభుత్వం రాగానే మంత్రి గా ప్రమాణం స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టిన వెంటనే ఏజెన్సీ లో ఉన్న సుమారు 543 ఆశ్రమ పాఠశాలలో మరియు వసతి గృహాలలో ఉండి చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యము మీద దృష్టి పెట్టి తక్షణమే ఏఎన్ఎం లను నియమించాలని ఫైల్ మీద సంతకం పెట్టడం మంచి పరిణామంగా భావిస్తూ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గౌరవ శ్రీమతి గుమ్మడి సంధ్య రాణి గారికి ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా, మండలకమిటీల తరుపునప్రత్యకధన్యవాదములు తెలియజేయుచున్నాము. గత 2014- 2019 సం"కాలం టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏజెన్సీ ప్రాంతాల్లో వందల మంది చేసిన వారిని స్కూల్స్ మరియు హాస్టల్స్ లలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉద్యోగం లో తీసుకున్నారు వాళ్ళు కూడా మంచి సేవలు అందిస్తూ వచ్చారు కాని ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం వారిని తిసి వేశారు, మళ్లీ మాకు స్కూల్ లలో ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరిగిన, ధర్నాలు, ర్యాలీలు చేసిన అసలు పట్టించుకోలేదు తిరిగి తిరిగి ఏమ్ చేయలేని పరిస్థితిలో నిరుద్యోగులుగా ఉండిపోయారు, ఇప్పుడు మళ్ళీ అవే ఉద్యోగాలు ఇస్తున్నారు కాబట్టి అప్పుడు ఎవరైతే స్కూల్స్ మరియు హాస్టల్స్ లలో చేసి ఉద్యోగం పొంది పని చెసి ఉన్నారో వారికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి వారిని ఆదుకోవాలి కోరుచున్నాము, ఏదో ఒక రోజు మళ్ళీ మాకు అవకాసం వస్తుంది అని చాలా మంది 4,5 నెలలు జీతాలు లేకపోయినా స్కూల్స్ లలో హాస్టల్స్ లలో పని చేసి అగిపోయి ఉన్నారు వారికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాము, మీ ప్రభుత్వం లో విద్యార్థుల ఆరోగ్య రక్షకులుగా పని చేసి రోడ్డు మీద పడిన వారి కుటుంబాలకు మేరే దారి చూపించి ఆదుకోవాలని అన్నారు.


## కొకనాడ అన్నదాన సమాజం,

సినిమా రోడ్, కాకినాడ పట్టణము, కాకినాడ జిల్లా

దేవాదాయ ధర్మాదాయ శాఖ బహిరంగ వేలము ప్రకటన

కాకినాడ జిల్లా, కాకినాడ నగరం, సినిమా రోడ్లో గల కొకనాడ అన్నదాన సమాజంనకు చెందిన ఈ క్రింది పట్టికలో తెలువబడిన విధముగా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో ది. 01.07.2024 సోమవారం, ది. 02.07.2024 మంగళవారం దేవాదాయ శాఖ అధికారులతో కార్యనిర్వాహణాధికారి వారి సమక్షంలో బహిరంగ వేలము నిర్వహించబడును. ఆసక్తి గలవారు పాటలో పాల్గొనవలసినదిగా కోరడమైనది.

| వ. నెం. | విస్తీర్ణము మరియు చిరునామా | లీజు కాలపరిమితి | చెల్లించవలసిన ప్రథమ ధరావత్తు | బహిరంగ వేలము జరుగు ప్రదేశం | వేలము పాట తేదీ మరియు సమయము |
|---|---|---|---|---|---|
| 1. | పొలం సామర్లకోట మండలం వి.కె.రాయపురం గ్రామంలో సర్వే నెం.56/1 లో గల ఎ.3.30 సెంట్లు | 2024-25 నుండి 2026-27 | ఎకరం ఒక్కంటికి రూ.10,000/- | వి.కె.రాయపురం గ్రామ పంచాయితీ కార్యాలయములో | ది. 01.07.2024 ఉదయం గం.9.00ల నుండి |
| 2. | పొలం కాజులూరు మండలం పెనుమళ్ళ గ్రామంలో సర్వే నెం. 15/3లో గల ఎ.2.06 సెంట్లు, సర్వే నెం.16/7లో గల ఎ.0.69 సెంట్లు | 2024-25 నుండి 2026-27 | ఎకరం ఒక్కంటికి రూ.10,000/- | కాజులూరు గ్రామ పంచాయితీ కార్యాలయములో | ది. 01.07.2024 ఉదయం గం.11.00ల నుండి |
| 3. | కామధేను కాంప్లెక్స్ మెయిన్ రోడ్ కాకినాడ నందు గల షాప్ నెం. F2, F3, F4, F5, F6, F7, F8 | అప్పగించిన తేదీ నుండి 3 సంవత్సర కాలమునకు | రూ.25,000/- | కొకనాడ అన్నదాన సమాజం కార్యాలయము నందు | ది. 02.07.2024 ఉదయం గం.11.00ల నుండి |
| 4. | అన్నపూర్ణ ప్లాజా గంజాయం వారి వీధి, మెయిన్ రోడ్, కాకినాడ నందు గల షాప్ నెం. G3, G6, G7, G8, G9, G14, G18, F2, F11, F14 | అప్పగించిన తేదీ నుండి 3 సంవత్సర కాలమునకు | రూ.25,000/- | కొకనాడ అన్నదాన సమాజం కార్యాలయము నందు | ది. 02.07.2024 ఉదయం గం.11.00ల నుండి |
| 5. | అన్నదాన సమాజం నందు జరుగు ఫంక్షన్లకు లైటింగ్ మరియు టెంట్ సప్లయి చేయుటకు | అప్పగించిన తేదీ నుండి 3 సంవత్సర కాలమునకు | రూ.4,00,000/- | కొకనాడ అన్నదాన సమాజం కార్యాలయము నందు | ది. 02.07.2024 ఉదయం గం.11.00ల నుండి |

బహిరంగ వేలము పాట షరతులు

1. ఈ బహిరంగ వేలము హిందూ దేవాదాయ ధర్మాదాయ చట్టము 30/87కు లోబడి శ్రీ తనిఖీదారు, దేవాదాయ ధర్మాదాయ శాఖ, కాకినాడ వారి పర్యవేక్షణలో సంస్థ కార్యనిర్వహణాధికారి వారిచే నిర్వహించబడును.
2. సమాజమునకు ఏ విధమైన బకాయి ఉన్నవారు కానీ, సమాజముతో ఇతర ఎట్టి లావాదేవీలు ఉన్నవారు గాని పాటలో పాల్గొనరాదు. పాటలో పాడుటకు తగిన అర్హత లేనివారిని పాటలో పాల్గొనకుండా చేయుటకు కార్యనిర్వహణాధికారి వారికి అధికారము కలదు. ధరావత్తు చెల్లించినవారు వారి యొక్క గుర్తింపు కార్డు కానీ, రేషన్ కార్డు కానీ, ఆధార్ కార్డు కానీ సమర్పించవలెను.
3. మిగిలిన పాట షరతులు, ఇతర విషయంలు సమాజం ఆఫీస్ పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును. 0884-2363095, 9959017221, 8074434279.

ఇట్లు,
పి.వి.వి. సత్యనారాయణమూర్తి
కార్యనిర్వహణాధికారి గ్రేడ్-1

## నిమ్మకాయల చినరాజప్పకు ఏపీఎన్‌జిజివో అసోసియేషన్ శుభాకాంక్షలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ఎమ్మెల్యేగా 3వసారి ఎన్నికైన నిమ్మకాయల చినరాజప్పకి ఏపీఎన్‌జిజివో అసోసియేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యవర్గం శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుద్దటి రామమోహన్‌రావు మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, సహాధ్యక్షులు మట్టపర్తి వెంకటేశ్వరరావు, కాకినాడపట్టణ అధ్యక్షులు అరదాడి సత్తిరాజు, ఉపాధ్యక్షులు కే. శివప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేష్, రాష్ట్ర ఉమెన్స్ వింగ్ ఉపాధ్యక్షురాలు బి. జయలక్ష్మి, బి. వెంకటలక్ష్మి, స్టేట్ కౌన్సిలర్ టి. చార్లెస్ పాల్, షేక్ అజీజ్, డీఈసీ మెంబర్ పులిబాల వెంకటరమణ, ఆర్&బి జిల్లా కార్యదర్శి ఎన్. వి. నాగేశ్వరరావు, పెద్దాపురంయూనిట్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నిమ్మకాయల చినరాజప్పకి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు



**పి.గన్నవరం, మేజర్‌న్యూస్ :** పి.గన్నవరం మండలంలోని లంకల గన్నవరం గ్రామంలో ఉన్న మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు, ఎంపీ రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చిట్టాల రామ జోగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నాబత్తులసత్యనారాయణ, పేరంటాలు నాయుడు, కొండేటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన దినోత్సవం

- -సికిల్ సెల్ ఎనీమియా అంటువ్యాధి కాదు
- -జన్యుపరంగా తల్లిదండ్రుల నుండి మాత్రమే సంక్రమిస్తుంది
- -వ్యాధి నివారణకు ఏఎన్ఎంలు అందచేసే మందులు క్రమం తప్పకుండా వాడాలి
- -జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కే. వెంకటేశ్వరరావు

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** సికిల్ సెల్ ఎనీమియా అంటువ్యాధి కాదని, జన్యుపరంగా తల్లిదండ్రుల నుండి మాత్రమే సంక్రమిస్తుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కే.వెంకటేశ్వరరావు అన్నారు. సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ బాలికల ఉన్నత పాఠశాల నందు వ్యాధి నిర్మూలనపై అవగాహన కారక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాకే. వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి ఒక వ్యక్తి నుండి మరో వ్యక్తికి గాలి, నీరు, చర్మము గాని, ఆహార పలవాట్లు వల్ల గాని సంభవించదని ఈ వ్యాధి జన్యుపరంగా తల్లిదండ్రుల నుండి మాత్రమే సంక్రమిస్తుందని తెలిపారు. ఈ వ్యాధి అంటువ్యాధి కాదని,ఒక వ్యక్తినుండి ఒక వ్యక్తికి గాలి ,నీరు, చర్మములైన వాటి ద్వారా రాదని. ఆహారపలవాట్లు వల్ల సంభవించదని జన్యుపరంగా తల్లిదండ్రుల నుండి మాత్రమే సంక్రమిస్తుందని తెలియజేశారు. వ్యాధి లక్షణాలు శరీరం తెల్లగా పాలిపోవడం, కళ్ళు, నాలుక పచ్చగా ఉండడం, వయస్సు తగ్గ ఎత్తు బరువు ఉండక పోవడం, కాళ్ళు జాయింట్స్ వద్ద వాపులు, జన్య పరమైన లోపం కారణంగా ఈ వ్యాధి సంక్రమిస్తుందన్నారు. ఇందుకోసం మీ దగ్గరకు వొచ్చే ఏఎన్ఎంలు అందచేసే మందులు ఖచ్చితంగావాడాలన్నారు. సరైనచికిత్స చేయకపోతే గుండె తదితర ప్రాణాంతక వ్యాధులకు లోనయ్యే అవకాశం ఉందని, కావున చికిత్స కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని డాక్టర్లు సూచనలు మేరకు నడుచుకోవాలన్నారు. 2023 సంవత్సరంలో ప్రభుత్వం చికెన్ సెల్ వ్యాధి రక్తహీనతను 2047 నాటికి నిర్మూలించే మిషన్ను ప్రకటించడం జరిగిందని తెలియజేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ వ్యాధి ప్రభావిత గిరిజన ప్రాంతాల్లో జీరో నుండి 45 ఏళ్ల మధ్య వయస్సున్న జనాభాకు అవగాహన కల్పించడం సార్వత్రిక నిర్ధారణ పరీక్షలు కౌన్సిలింగ్ ద్వారా ఈ వ్యాధిని అరికట్టడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్ బి ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. హరిచంద్ర మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా అనే వ్యాధి వారసత్వంగా వచ్చిన ఎర్ర రక్త కణాల రుగ్మతల సమూహం అని రక్తములో హిమోగ్లోబిన్ ఉత్పత్తికి కారణమయ్యే జన్యువులు లోపబిలిష్టంగా మారతాయని తెలియజేశారు. ఆక్సిజన్ శాతం తక్కువగా ఉన్న ప్రాంతాలలో హిమోగ్లోవిన్ కొడవలి కణాలు గా మారి తద్వారా ఏ భాగంలోనైనా కణజాలం మరియు అవయవ వికల్యానికి దారితీస్తుందని తెలియజేశారు. కొడవలి ఆకారంలో కణాలు మారడం వలన రక్తహీనత పరిస్థితులకు దారితీస్తుందని జన్యుల లోపం వలన దీనిని సికిల్ సెల్ ఎనిమియా అనే పిలవబడే తీవ్రమైన వ్యాధికి దారితీస్తుంది అన్నారు. జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి కే ఎన్ జ్యోతి మాట్లాడుతూ ఈ వ్యాధి వచ్చిన వారిలో రక్తహీనత కళ్ళు పసుపు రంగులోకి మారడం తీవ్రమైన ఒళ్ళు నొప్పులు కలిగి ఉండడం శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది అలసట తరచుగా వచ్చేఅంటూ వ్యాధులు, గర్భధారణ సమయంలో సమస్యలు అవయవ నష్టం అనగా వైకల్యం కలగవచ్చని తెలియజేశారు. డాక్టర్ అభిషేక్ రెడ్డి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ , డిపిఎంయు మాట్లాడుతూ ఇదిచాలామంది పిల్లల్లో పెద్దలలో కలిగే వీలు ఉంటుందని వీపు, కాళ్లు, చాతి మొదలైన వాటిలో తీవ్రమైన నొప్పిని కలిగిస్తాయని తెలియజేశారు. వాతావరణంలో వచ్చే మార్పులు వల్ల విరోచనాలు, జ్వరం, ఇన్ఫెక్షన్, ఒత్తిడి అలసట మొదలైనవి నొప్పి సంక్షోభాన్ని ప్రేరేపిస్తాయని దీనివల్ల శ్వాస ఆడకపోవడం, వికారంగా ఉండడం, అవయవ వైఫల్యంవంటిలక్షణాలుకనిపించవచ్చని తెలియజేశారు. జిల్లా ఎపిడమాలజిస్ట్ సుధీర్ బాబు మాట్లాడుతూ ఈ వ్యాధి లక్షణాలు వచ్చినప్పుడు క్రమం తప్పకుండా వైద్యుల సలహా మేరకు మందులు వాడాలని తరచూ నీళ్లు తాగుతూ ఉండాలని, సమతుల ఆహారం, పౌష్టికాహారం తీసుకోవాలని విపరీతమైన వాతావరణ పరిస్థితిలకు ఎదురు కాకుండా జాగ్రత్త తీసుకోవాలని, ఆరోగ్యకరమైన జీవనశైలి ఏర్పాటు చేసుకోవాలని ఎత్తైన ప్రదేశాలకు వెళ్లకూడదని తెలియజేశారు. ఈ వ్యాధిని నిర్ధారించడానికి ఎలక్ట్రోఫోరోసిస్ అనే రక్తపరీక్ష ద్వారా మాత్రమే నిర్ధారించవచ్చని ఎవరైనా అనుమానితులు ఉన్నట్లయితే ఈ పరీక్ష చేయించుకుని చికిత్స పొందినట్లయితే ఈ వ్యాధిని నివారించడం ద్వారా వారి జీవనశైలి మెరుగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం బి.సీత, డిప్యూటీ వార్డెన్ బి కర్రమ్మ, పిడి జి . చిన్నారావు, హెచ్. డబ్ల్యూ. ఓలు సిహెచ్. శ్రీనివాస్, కే. సూర్యం, డి. లక్ష్మణ్, పి. దేవి త్రివేణి, ఎస్. లక్ష్మీకాంతి, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆపద్బాంధవుడులా బాధితులను ఆదుకున్న ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్




**కూనవరం,మేజర్‌న్యూస్ :** గాలివాన బీభత్సానికి చిన్న చితగా మధ్యతరగతి కుటుంబాల వారు నివాసాలు రేకులు విరిగిపోయి పైకప్పులు ఎగిరిపోయి నిలువ నీడ లేకుండా ఉన్న తరుణంలో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ వారికు అండగా నిలిచి 24 గంటలలో పే ఇచ్చిన హామీని నెరవేర్చి బాధితుల పాలిట ఆపద్బాంధవుడులా నిలిచారు. గురువారం నాడు రాజపేట కాలనీ, ఒడ్డిగూడెం గ్రామ ల్లో దెబ్బతిన్న ఇళ్ల 17 కుటుంబాల వారికి రూ 85,000 వేల విలువగల సిమెంట్ రేకులు, ఇనుప పైపులు జె.కె. సిటీ ట్రస్ట్ ద్వారా అందజేసి వారి సేవ గుణాన్ని మరోసారిచాటుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వీఆర్పురం తహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫజిల్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తులకు నష్టపోయిన బాధితులకు వరద బాధితులకు పిడుగుపాటున నష్టపోయినకుటుంబాలవారికిఅందరికంటే ముందుగా కష్ట కాలంలో బాధితుల వద్దకు చేరుకొని ప్రభుత్వాని కంటే ముందుగానే సహాయ సహకారాలు అందించి మనం పొందుతున్న జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ను వారి సేవలను కొనియాడారు. మానవ సేవ అని నిరూపిస్తూ అనేక సందర్భాల్లో బాధితులకు అండగా నిలిచివారి కష్టాల్లో తాను ఒకటై ఆర్థికంగా సహాయపడుతూ నిస్సహాయులకు నీడనిస్తూ కష్టాల్లో వారికి కన్నీరు తుడుస్తూ లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తూ కుల మత భేదం లేకుండా వర్గ వైశ్యామాలకు తావునీయకుండానేనున్నానంటూ భరోసా కల్పిస్తూ ముందుకు వెళుతున్నజమాల్‌ఖాన్‌చారిటబుల్‌ట్రస్ట్‌ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ ప్రకృతి విపత్కర పరిస్థితిల్లో నష్టపోయిన కష్టాల్లో కృంగిపోతున్న పేదలకు మధ్యతరగతి కుటుంబాలకు వెన్నుదన్నుగా నిలిచి ఆర్థికంగా వస్తురూపమైన సహాయం అందించుటలో ఆయుర్వేద వైద్య లు జమాల్‌ఖాన్‌ఎప్పుడుముందుంటారని, 2022వరదల్లో ప్రమాదకరమైన వరద పోటును కూడా లెక్కచేయకుండా మొరబొట్లలో తిరిగి వరద బాధితులకుఆహారపదార్థాలు, దుస్తులు, గుడారాలు నిర్మించుకునేందుకు టార్పాన్లను పంచి త్యాగధన గుణాన్ని చాటుకున్నారని అభినందించారు. ఆయనకి ఎప్పుడు ప్రజల గుండెల్లో నిలిచిపోతారని అన్నారు. మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు మాట్లాడుతూ ఇంతవరకు ఏ ప్రభుత్వం కూడా ఏ స్వచ్ఛంద సంస్థ కూడా చేయని సహాయ సహకారాలు జెకె సిటీ చారిటబుల్ ట్రస్ట్ అధినేత జమాల్ ఖాన్ నిస్వార్థంగా సహాయం అందించి నిరుపేదలు నిస్సహాయుల పాలిట ఆపద్బాంధవుడిలా గెలిచారని ఇంకా ఇటువంటి సేవా కార్యక్రమాలు మునుముందు చేయాలని ఆయనకు పరిస్థితులు అనుకూలించాలని ఈ సందర్భంగా కోరినారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆచంట శ్రీనివాసరావు. బురక కన్నారావు. బీరక ప్రకాష్ రావు. సభలం రాజు. బుర్రనరేష్. ముత్యాల మల్లికార్జునరావు. ఎంవిఎస్ సిద్ధార్థ. ఎం శేఖర్. గొర్రసూరి. వైస్ ఎంపీపీ వి భాగ్యలక్ష్మి. సరఫరాజ అలీ. సోఫీ. మరియు జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు షాజహాన్. ఎస్ కె రియాజ్. ఇంతియాజ్, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులతో వీడియో కాన్ఫరెన్స్



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** రాబోయేజాతీయ లోక్ అదాలత్ దృష్ట్యా ఉమ్మడితూర్పుగోదావరి జిల్లాఎస్పీలతోబుధవారం తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయసేవా సంస్థ చైర్మన్ గంధం సునీత, జిల్లాన్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె. ప్రకాశబాబు స్థానిక డిఎల్ఎస్ఎ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అనంతరం తూర్పుగోదావరిజిల్లాబార్ అసోసియేషన్ అధ్యక్షులతో వీడియోకాన్ఫరెన్స్‌ద్వారా సమావేశమయ్యారు. జూన్ 29న జాతీయ లోక్‌అదాలత్‌లో నిర్వహించేఈ సమావేశాల్లో ఉమ్మడి జిల్లాలోని అన్ని కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులను పెద్దఎత్తున పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అదనపు జిల్లా కోర్టుల్లో మోటారు వాహన ప్రమాద కేసులను పరిష్కరించి బాధితులకు పరిహారం అందించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలి. ఇవే కాకుండా భూ వివాదాలు, ఆస్తి తగాదాలు, రెవెన్యూ కేసులు, మున్సిపల్ కేసులు, ఇతర నెగోషబుల్ కేసుల పరిష్కారానికి పలు సూచనలు చేశారు. ఈ సమావేశాల్లో తూర్పుగోదావరి జిల్లా ఎస్పీపి. జగదీష్, కాకినాడజిల్లా ఎస్పీఎస్. సతీష్ కుమార్, డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్. పి. ఎస్. శ్రీధర్, ఎ. ఎస్. ఆర్ జిల్లా ఏ. జగదీష్, ట్రాఫిక్, డిసిఆర్‌బీఅధికారులు ,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాబార్ అసోసియేషన్ల అధ్యక్షులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## అంబాజీపేటలో జూలై 5నుండి కొబ్బరి కొనుగోలు ప్రారంభం

- నిబంధనల మేరకే కొబ్బరి కొనుగోలు - ఏపీ ఆయిల్ ఫెడ్ మేనేజర్ సుధాకరరావు



**అంబాజీపేట,మేజర్‌న్యూస్ :** కొలుగోలు కేంద్రాలలో కొబ్బరిని విక్రయించే రైతులు, నోడల్ ఏజెన్సీ కృషివల కోకోనట్ ఫార్మర్స్, ప్రొడ్యూసర్స్ కంపెనీ ప్రతినిధులతో స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ సమావేశపు హాలులో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫెడ్ మేనేజర్ సుధాకరరావు మాట్లాడుతూ జాతీయ,అంతర్జాతీయ మార్కెట్లో కొబ్బరి ధర పతనమైనప్పుడు రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కనీస మద్దతు ధరను ప్రకటించి నాఫెడ్ కేంద్రాల ద్వారా కొబ్బరిని కొనుగోలు చేస్తుందన్నారు. ఏపీ ఆయిల్ ఫెడ్, నాఫెడ్ ల ఆధ్వర్యంలో నిర్వహించే కొబ్బరి కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ నిబంధనల మేరకే ఎండు కొబ్బరిని కొనుగోలు చేస్తామని ఏపీ ఆయిల్ ఫెడ్ మేనేజర్ యు. సుధాకరరావు చెప్పారు. . ఏపీ ఆయిల్ ఫెడ్ ఎండి చావల బాబూరావు ఆదేశాల మేరకు జూలై 5 నుండి అంబాజీపేట మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేయనున్న నాఫెడ్ కేంద్రంలో కొబ్బరిని కొనుగోలు చేస్తామన్నారు. ఈనెల 19 నుండి ఆర్బికేల్లో రిజిస్ట్రేషన్ ప్రారంభించామని, ఆర్బికేల్లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతుల నుండే కొబ్బరిని కొనుగోలు చేస్తామని, రిజిస్ట్రేషన్ ఫారం రైతులు వద్ద తప్పనిసరిగా ఉండాలన్నారు. అయితే ప్రభుత్వ నిబంధన మేరకు కొబ్బరిలో తేమశాతం, దుమ్మి, ధూళి, తదితర అంశాలను రైతులు తప్పనిసరిగా పాటించాలని సుధాకరరావు తెలిపారు. మిల్లింగ్ కోప్రా క్వింటాలకు రూ. 11,160, బాల్ కోప్రా క్వింటాలకు రూ.12 వేలు మద్దతు ధరగా ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఎకరాకు నెలకు రెండు బస్తాలకు అనుమతిని ఇస్తారన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతుల నుండి ప్రయారిటీ ప్రకారమే కొబ్బరిని కొనుగోలు చేస్తామని, రైతులకు కేటాయించిన రోజునే కొబ్బరిని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. నాఫెడ్ కొబ్బరి కొనుగోలు కేంద్రంను రాష్ట్ర కార్మిక శాఖామంత్రి వాసంశెట్టి శుభాష్, అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్, పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ల చేతుల మీదుగా జూలై 5న ప్రారంభిస్తారని తెలిపారు. విడతల వారీగా కొత్తపేట ముమ్మిడివరం లలో కూడా నాఫెడ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని సుధాకరరావు తెలిపారు. జూలై నుండి సెప్టెంబర్ వరకు మూడు నెలల్లో 8 వేల టన్నుల కొబ్బరిని కొనుగోలు చేయాల్సి ఉందన్నారు.

అనంతరం అధికారుల ఆదేశాల మేరకు మరో మూడు నెలలు కేంద్రాల నిర్వహణ పొడిగించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఏజెన్సీ కృషివల కోకోనట్ ఫార్మర్స్, ప్రొడ్యూసర్ కంపెనీ చైర్మన్ గణపతి వీర రాఘవులు, డైరెక్టర్లు అడ్డాల గోపాలకృష్ణ, ముత్యాల జమ్మీల్, రైతులు అప్పన రవి, మైపాల తాతాజీ, అరిగెల సూరిబాబు, గుత్తుల చంటి, అప్పన సతీష్, గెల్లి సంతోష్, గోకవరపు శివ, బొమ్మిరెడ్డి శ్రీను, బచ్చు విశ్వనాథ కుమార్, కాసు బుజ్జి, ఆయిల్ ఫెడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మలకు రాక్ సిరామిక్స్ కార్మికుల వినతి



**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం - సామర్లకోట ఏడిబి రోడ్డులో ఉన్న మల్లి నేషనల్ కంపెనీ రాక్ సిరామిక్స్‌లో పనిచేస్తున్న కార్మికులలో 24 మందిని అక్రమంగా విధుల నుండి తొలగించిన నేపథ్యంలో ఎన్నికల నోటిఫికేషన్ అడ్డు పెట్టుకుని ఏప్రిల్ 15 నుండి గేటు బయట కార్మికులను ఆపివేయడం జరిగిందని, కార్మికులను విధుల నుండి తొలగించి బుధవారంనాటికి 65 రోజులు అయిందని, అక్రమ తొలగింపులు ఆపి కార్మికులను విధులలోకి తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ రాక్ సిరామిక్స్ వర్కర్లు సిఐటియు ఆధ్వర్యంలో జనసేన జిల్లా అధ్యక్షులు, పెద్దాపురం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి తుమ్మల రామస్వామి (బాబు) ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు జాయింట్ లేబర్ కమీషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి తక్షణం సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టిలో పెడతామని తెలిపారు. తుమ్మల బాబును కలిసినవారిలో సిఐటియు జిల్లా కార్యదర్శి డి. క్రాంతికుమార్, సిఐటియు నాయకులు సూరిబాబు, వర్కర్లు గంగాధర్, సతీష్, రామకృష్ణ, వరప్రసాద్, మల్లిఖార్జునరావు, గంగాధర్, క్రాంతి, మంగారావు, అర్జునరావు, మూర్తి, సత్యనారాయణ, చంద్రన్న, ప్రభుదాస్, రామచంద్రయ్య, రాజుబాబు, సతీష్‌కుమార్, శివన్నారాయణ, సుబ్బారావు, తదితరులు ఉన్నారు.

## ఎన్నికల నిర్వహణలో సిబ్బంది పాత్ర ప్రశంసనీయం

- తహసీలార్ భాస్కరరావు



**గొల్లప్రోలు, మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో సిబ్బంది పాత్ర ప్రశంసనీయమని గొల్లప్రోలు తహసీల్దార్ ఎం. ఉదయభాస్కరరావు అన్నారు. గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామ శివారులో బుధవారం రెవెన్యూ సిబ్బందికి, పాత్రికేయులకు ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ పోలింగ్ కు ముందు పోలింగ్ అనంతరం కూడా వీఆర్వోలు, సర్వేయర్లు, ఇతర సిబ్బంది అప్రమత్తంగా ఉండి అంకితభావంతో పని చేశారని ప్రశంసించారు. తమకు నగర పంచాయతీ కమిషనర్ కూడా పూర్తిగా సహకరించారని తెలిపారు.

పలువురు రెవెన్యూ సిబ్బంది మాట్లాడుతూ తహసీల్దార్ ఇచ్చిన సూచనల వల్లే ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించ గలిగామని తెలిపారు. పవన్ కళ్యాణ్ పోటీకి దిగడంతో పిఠాపురంలో అధికార పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో కొంత గురయ్యామని అయినప్పటికీ తహసిల్దార్ సూచనలతో ఎటువంటి పొరపాట్లు చేయకుండా ఎన్నిక ప్రక్రియను సమర్థవంతంగా నిర్వర్తించినట్లు వివరించారు. ఈ సమావేశంలో నగర పంచాయతీ కమీషనర్ రవి కుమార్, డిప్యూటీ తహసీల్దార్ మర్రి వీరాస్వామి, మస్తానీ, పలువురు వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సికిల్‌సెల్ వ్యాధిపై అవగాహన సదస్సు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** వరల్డ్ సికిల్ సెల్ పురస్కరించుకుని బుధవారం యూపీహెచ్‌సి రామారావు పేట, కాకినాడ నందు సికిల్‌సెల్ డిసీజ్ గురించి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సికిల్ సెల్ వ్యాధి అనేది వారసత్వంగా వచ్చిన ఎర్ర రక్త కణాల రుగ్మతల సముహం, ఇక్కడ మన రక్తంలో హీమోగ్లోబిన్ ఉత్పత్తికి కారణమయ్యే జన్యువులు లోపభూయిష్టంగా ఉంటాయని, లోపభూయిష్ట జన్యువులతో హిమోగ్లోబిన్ కొడవలి కణాలు ఆక్సిజన్ను తీసుకువెళ్లే సామర్థ్యాన్ని తగ్గిస్తాయని, చాలా సంవత్సరాలుగా తగినంత మొత్తంలో ఆక్సిజన్ లేకపోవడం శరీరంలోని ఏ భాగంలోనైనా కణజాలం మరియు అవయవ నష్టానికి దారితీస్తుందని తెలిపారు. సాధారణ రక్త కణలతో పోలిస్తే సికిల్ సెల్ (కొడవలి కణాలు) కణాలు ధృడంగా ఉంటాయి. అటువంటి కణాల బిగుతు మరియు అసాధారణ ఆకారం శరీరంలోని చిన్న రక్త నాళాల ద్వారా కదిలే సామర్థ్యాన్ని తగ్గిసాయన్నారు. ఇది రక్త ప్రవాహంలో అడ్డంకిని సృష్టిస్తుంది. మరియు తద్వారా తీవ్రమైన నొప్పిని కలిగిస్తుంది. సికిల్ సెల్ (కొడవలి కణాలు) కణాలు తక్కువ జీవితకాలం కలిగి ఉంటాయి. ఇది శరీరంలో రక్త కణాల పరిమాణం తగ్గడానికి దారితీస్తుంది, ఇది రక్తహీనత అని పిలువబడే పరిస్థితికి దారి తీస్తుందన్నారు. తల్లిదండ్రులిద్దరి నుండి లోపభూయిష్ట జన్యువు వచ్చినపుడు, అది సికిల్ సెల్ ఎనీమియా అని పిలువబడే తీవ్రమైన వ్యాధికి దారితీస్తుందని తెలిపారు.

తల్లిదండ్రులలో ఒకరి నుండి ఎవరైనా లోపభూయిష్ట జన్యువును పొందినపుడు, అతను / ఆమె వ్యాధి యొక్క వాహకంగా మారవచ్చు. మరియు ఈ పరిస్థితిని సికిల్ సెల్ వ్యాధి లక్షణాంశము అంటారని తెలిపారు. ఉన్న వ్యక్తుల్లో ఈ. లక్షణాలు కనిపిస్తాయి. 1. రక్తకణాల సంఖ్య తగ్గడం (రక్తహీనత) 2. కళ్ళు పసుపు రంగులోకి మారడం 3. తీవ్రమైన ఒళ్ళు నొప్పులు మరియు కీళ్ళలో నొప్పులు 4. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది 5. అలసట 6. తరుచుగా వచ్చే అంటువ్యాధులు 7. గర్భధారణ సమయంలో సమస్యలు 8. అవయం నష్టం (వైఫల్యం). తల్లిదండ్రులు గమనించి దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి పరీక్షలు నిర్వహించాలని తగిన చికిత్స ఇప్పించాలని తెలిపారు. ఈ వ్యాధిని నివారించడానికి కేంద్ర ప్రభుత్వం వారు కేంద్ర బడ్జెట్ 2023 సికిల్ సెల్ (వ్యాధి) రక్తహీనతను 2047 నాటికి నిర్మూనించే మిషన్ను ప్రకటించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రభావిత గిరిజన ప్రాంతాల్లో 0-40 ఏళ్ళ మధ్య వయసున్న 7కోట్ల నుందికి అవగాహన కల్పించడం, సార్వత్రిక నిర్ధారణ పరీక్షలు కౌన్సిలింగ్ నిర్వహించాలని భావిస్తోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా. ఐ. ప్రభాకర్, ప్రోగ్రామ్ ఆఫీసర్, పీఓ, ఆర్బిఎస్కె, & ఎస్సిడి మరియు డా. కె. రత్నకుమార్, జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## 'సికిల్ సెల్ ఎనీమియా' నిర్మూలనకు చర్యలు



**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో సికిల్‌సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో వివిధ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులతో, ఎ. యన్. యం. తో మహిళా సంఘాలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన వైద్యాధికారులతో, ఎంపీడీవోతో, ఏజెన్సీ డీఈవోతో, మండల విద్యాశాఖ అధికారితో, గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన కొరకు ప్రజలకు అవగాహన ర్యాలీని ప్రాజెక్ట్ అధికారిజెండా ఊపిప్రారంభించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ రక్త కణాల సంఖ్య తగ్గడం ( రక్తహీనత ) కళ్ళు పసుపు రంగులోకి మారడం, తీవ్రమైన ఒళ్ళు నొప్పులు, కీళ్ల నొప్పులు, విశ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అలసట, తరచుగా వచ్చే అంటూ వ్యాధులు, స్త్రీలకు గర్భధారణ సమయంలోసమస్యలు, అవయం నష్టం (వైఫల్యం) వంటివి సికిల్ సెల్‌వ్యాధికిఈలక్షణాలు ఉంటాయని ఆయన తెలిపారు. 0 టు 40 సంవత్సరాల వయసు ఉన్నవారికి రక్త పరీక్షలు ఆసుపత్రులలో చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రక్త హీనతఉన్నవారు దగ్గరలో ఉన్న ఆసుపత్రులకు వెళ్లి రక్త పరీక్షలు చేయించుకోవాలని ఆయన అన్నారు. సికిల్ సెల్ ఎనీమియా అంటువ్యాధి కాదని అదేవిధంగా జన్యుపరంగా తల్లిదండ్రుల నుంచి వచ్చే వ్యాధి అని ఆయన అన్నారు. భారతదేశంలో 17 రాష్ట్రాలలో సికిల్ సెల్ ఎనీమియావ్యాధిగ్రస్తులు గిరిజన ప్రాంతాలలోని ఎక్కువగా ఉన్నారని ఆయన తెలిపారు. భారతదేశంలో 2047 నాటికి సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలన కొరకు ఒక మిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని సికిల్ సెల్ ఎనీమియా ఉన్నవారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పింఛన్లు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని 19 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో అన్ని గ్రామాలలో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధితోబాధపడుతున్న వారినిగుర్తించి ఆయా వ్యాధులకు మందులుఅందజేయాలని వైద్యాధికారులను ఆదేశించడం జరిగింది. ఈ సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి ర్యాలీ ఐటీడీఏ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్లో మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపిఓ జనరల్ సి. హెచ్. శ్రీనివాసరావు, ఏడిఎం అండ్ హెచ్‌ఓ జి. శిరీష, వైద్యాధికారులు డాక్టర్ వినోద్, డాక్టర్ కెవిన్, డాక్టర్ ముకుంద్, డాక్టర్‌నిరంజన్, డాక్టర్ సుజిత, ఎంపిహెచ్‌ఓ పీటర్, హెల్త్ మానిటర్ ఝాన్సీ, ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు, ఎంపీడీవో హరికృష్ణ, మండల విద్యాశాఖ అధికారి యం. రామకృష్ణ, అసిస్టెంట్ గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామ తులసి, వివిధ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.